# <u>సువిధ</u>

## (సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు)

ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరుగు సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని రాజకీయ పార్టీలు/పోటీ చేసే అభ్యర్ధులకు సమావేశాలకు, ర్యాలీలకు, వాహనాలకు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాల ఏర్పాటు, లౌడ్ స్పీకర్లు మొదలగు వాటి అనుమతులకు సంబంధించి భారత ఎన్నికల సంఘం వారి సూచనల ననుసరించి జిల్లా ఎన్నికల అధికారి/రిటర్నింగ్ అధికారి కార్యాలయములో ప్రత్యేకంగా అందరు సంబంధిత అధికారులచే ఒకే చోట అన్ని అనుమతులు సింగిల్ విండో సిస్టం ద్వారా ఇచ్చుటకు ఏర్పాటు చేయడం జరిగినది.

ఇందుకు సంబంధించి భారత ఎన్నికల సంఘము <u>'సువిధ'</u> అనే వెబ్ అప్లికేషన్ ను రూపొందించి అమలులోనికి తీసుకు రావడం జరిగినది. దీని ద్వారా రాజకీయ పార్టీల వారు/పోటీ చేసే అభ్యర్ధులు ఎన్నికల ప్రచార అనుమతుల గురించి వివిధ కార్యాలయాలను/అధికారులను సంప్రదించకుండా ఒకే చోట రిటర్నింగ్ అధికారి కార్యాలయములో అనుమతులు పొందేందుకు ఆన్ లైన్ సౌకర్యం కల్పించడం జరిగినది.

అనుమతులు పొందేందుకు దరఖాస్తుల నమూనాలను సమర్పించవలసిన/అప్లోడ్ చేయవలసిన డాక్యుమెంట్ల వివరాలను వెబ్ సైట్ లో పొందుపర్చడం జరిగినది. ఇందువెంట అట్టి నమూనాలను మరియు సమర్పించవలసిన వాటి వివరములు జతపర్చనైనది.

రాజకీయ పార్టీలు/పోటీ చేసే అభ్యర్ధులు నేరుగా గాని రిటర్నింగ్ అధికారి గారి కార్యాలయములోగాని <u>**'సువిధ'**</u> వెబ్ అప్లికేషన్ లో దరఖాస్తు చేయవచ్చును. సమావేశం తదితర అనుమతుల గురించి (48) గంటల ముందు దరఖాస్తు చేసుకోవలసి వుంటుంది. దీనికి ఎలాంటి మినహాయింపు లేదు. ఇందుకు సంబంధించి 'సువిధ'లో దరఖాస్తు చేసుకొన్న వాటికి (24) గంటల లోపు అనుమతి లభిస్తుంది. మ్యానువల్ గా ఎలాంటి అనుమతులు ఇవ్వబడవని గమనించగలరు.

<u>**సువిధ లో కల్పించిన సదుపాయాలు:**</u>

- సమర్పించిన ప్రతి దరఖాస్తుకు జనరేట్ అయిన రశీదు ప్రింట్ తీసి దరఖాస్తుదారుకు అందించ బడుతుంది.
- సమావేశానికి దరఖాస్తుకు చేసే విషయంలో , ఇంతకు ముందే ఆ తేదీ, ప్రదేశంలో, సమయంలో ఏదైనా అనుమతి ఇవ్వబడినదా అనేది చూసుకొనే సదుపాయం కలదు.
- శాసన సభా నియోజకవర్గాల వారీగా పోలీసు స్టేషన్ ల వివరములను మ్యాపింగ్ చేయడం జరిగినది.
- వచ్చిన దరఖాస్తులు మరియు ఇచ్చిన అనుమతులపై సంబంధిత పోలీసు స్టేషన్ల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్లకు సమాచారం పంపించబడి అప్రమత్తం చేయబడుతుంది. పోలీసు వారు సువిధ ఇ-మెయిల్ ద్వారా దరఖాస్తు వివరములు పొందేందుకు, తద్వారా నిరభ్యంతర ధృవీకరణ ఇచ్చేందుకు ఏర్పాటు చేయబడినది.
- వచ్చిన దరఖాస్తుల మరియు తీసుకొన్న చర్య వివరముల రిజిస్టర్ ఆటోమాటిక్ గా జెనరేట్ అవడం జరుగుతుంది.

<u>**సువిధ వెబ్ అప్లికేషస్ ద్వారా దరఖాస్తు చేసే విధానాన్ని అవగాహన చేసుకునేందుకు గాను రాజకీయ పార్టీల వారు టెక్నికల్ పర్సస్ లను ఎవరినైనా పంపించినచో కలెక్టరేట్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. (Url- http://164.100.128.75/suvidha_ts/.**</u>

**జిల్లా ఎన్నికల అధికారి మరియు**

**కలెక్టర్, వరంగల్ రూరల్**